

ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీలు. చిత్రంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, కవిత, ఎల్ రమణ, వెంకట్రామిరెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, కోటిరెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రావు, సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, నవీన్‌కుమార్‌రెడ్డి, శేరి సుభాశ్‌రెడ్డి, దేశపతి శ్రీనివాస్, తాతా మధు, యాదవరెడ్డి, గోరటి వెంకన్న తదితరులు

తెలంగాణతల్లి మార్పు మూర్ఖత్వం

మొదటిపేజీ తరువాయి...

ఆవిర్భావ చారిత్రక నేపథ్యాన్ని గుర్తు చేసుకున్నారు. 'నాటి నిజాం పాలన నుంచి విముక్తి కోసం కమ్యునిస్టులు సాయుధ పోరాటం నడిపిస్తున్న కాలం అది. నైజాం పాలకుల సాంస్కృతిక ఆచారాలు తప్ప, తమ సొంత భాష సంస్కృతి వంటి తెలంగాణ ప్రజల అస్తిత్వానికి ఆనాటి రాజరిక పాలనలో అంతగా చోటులేకుండే. కమ్యునిస్టుల పోరాటం తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని నింపింది. నిజాం పాలన మీద తిరుగబడ్డ నాటి తెలంగాణ కవి దాశరథి 'నా తెలంగాణ తల్లి కంజాతవల్లి' అని కీర్తించారు. అదే విధంగా 'నా తల్లి తెలంగాణ రా.. వెలలేని నందనోద్యానమ్మురా' అంటూ రావెళ్ల వెంకటరామారావు వంటి గొప్ప కవులు తెలంగాణ తల్లి భావనను ముందుకు తెచ్చారు. వారు చేసిన కృషి తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వ భావనల పట్ల ప్రజల్లో సోయిని పెంచింది. తమ భాష గురించి తమ కట్టుబొట్టు గురించిన అవగాహనను ఆవిధంగా నాటి రైతాంగ పోరాటం నేర్పింది. అదే సందర్భంలో నాటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో భాగమైన ఆంధ్రా ప్రాంతం ప్రత్యేకాంధ్ర కోసం పోరాటాలు నడిపింది. ఈ నేపథ్యంలో తమకొక అస్తిత్వ చిహ్నం కావాలనే సోయి ఉన్న ఆంధ్రా ఉద్యమకారులు తమిళులతో సాగించిన ఉద్యమంలో 'ఆంధ్రా మాత' అనే భావనను ముందుకు తెచ్చారు. అట్లా ముందుకు వచ్చింది ఆంధ్రా తల్లి భావన. అయితే, అనంతర కాలంలో తెలంగాణను విలీనం చేసుకున్న నాటి ఆంధ్రా నాయకత్వం, ఆంధ్రామాత భావనను వదిలివేసింది. తెలంగాణ తల్లి భావనను విస్మరింపచేసింది. రెండింటినీ పక్కకు పెట్టి తెలుగుతల్లి అనే భావనను ముందుకు తెచ్చింద్రు. కుట్రపూరితంగా తెలంగాణ అస్తిత్వాన్ని మరిపించ చూశారు. 'మా తెలుగు తల్లికి మల్లె పూదండా' అంటూ ఆంధ్రా నాయకత్వం మనతో కూడా పాటలు పాడించింది. అనంతర కాలంలో మొదలైన తెలంగాణ ఉద్యమ సందర్భాల్లో వట్టికోట ఆళ్వారుస్వామి, కాళోజీ నారాయణ రావువంటి తెలంగాణ కవులు తెలంగాణ భాష, యాసలు సాంస్కృతిక అస్తిత్వాల పట్ల ప్రజల్లో భావజాల వ్యాప్తి నింపారు. ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సిన ఇంకో ముఖ్యవిషయం ఉన్నది. గమ్మతేందంటే, తెలంగాణను కలుపుకోవాలనే కుట్రలో భాగంగా తెలుగుతల్లి గురించి ప్రచారం చేసిన ఆంధ్రా నాయకత్వం వారి ప్రాంతంలోని 13 జిల్లాల్లో ఎక్కడా ఒక్క తెలుగుతల్లిని కూడా ఏర్పాటు చేసుకోలేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటికి కేవలం హైదరాబాద్‌లో ఒకటి, మహబూబ్‌నగర్‌లో ఒకటి.. కేవలం రెండే తెలుగు తల్లి విగ్రహాలుండేవి. అంతగా తెలుగుతల్లి గురించి తపిస్తున్న మీరు విగ్రహాలెందుకు పెట్టుకోలేదని అక్కడి ప్రాంత కవులను, రచయితలను నేను నిలదీసిన. దాంతో అప్రమత్తమైన నాటి ఉమ్మడి పాలకులు తిరుపతిలో తెలుగుతల్లి పేరుతో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. విజయవాడలో ఉన్న విగ్రహాన్ని చాలామంది తెలుగుతల్లి అనుకుంటారు కానీ ఆ విగ్రహం కృష్ణవేణి. కృష్ణమ్మ నదీ తల్లి విగ్రహం' అని కేసీఆర్ వివరించారు.

ఉద్యోగుల పరిస్థితి దారుణం

ఉద్యోగుల పరిస్థితి కూడా దారుణంగా తయారయ్యిందని కేసీఆర్ పేర్కొన్నారు. 'మన ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఉద్యోగులు దేశంలోనే అత్యంత ఎక్కువ జీతాలు తీసుకున్న ఉద్యోగులుగా చరిత్రకెక్కారు. పదేండ్ల కాలంలో వారి జీతాలను 73 శాతం పెంచినం. తమకు ఓటేస్తే అందలమెక్కిస్తామని ఊదరగొట్టి అధికారంలోకి రాగానే ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచేయి చూపింది. వారికి అందాల్సిన 5 డీఏలకు గాను కేవలం ఒక్క డీఏ విదిలించింది. దాన్ని కూడా 17 వాయిదాల్లో అందిస్తామని సిగ్గులేకుండా ప్రకటించింది. ఎనకటికి ఇటువంటి ముఖ్యమంత్రే ఏమీ తెల్వని అమాయకుడ్ని తీర్థం పోదామని తీస్కపోయిండంట. తీస్కపోయినాయనేమో గుళ్లో పండుకుండంట. ఆశపడి ఎమ్మటిపోయినోళ్ని సలిలో పండబెట్టిండంట. ఉద్యోగుల పరిస్థితి కూడా ఇలానే తయారైందని అనగానే సమావేశంలో నవ్వులు విరిశాయి.

ఉద్యోగుల పరిస్థితి కూడా దారుణంగా తయారయ్యిందని కేసీఆర్ పేర్కొన్నారు. 'మన ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఉద్యోగులు దేశంలోనే అత్యంత ఎక్కువ జీతాలు తీసుకున్న ఉద్యోగులుగా చరిత్రకెక్కారు. పదేండ్ల కాలంలో వారి జీతాలను 73 శాతం పెంచినం. తమకు ఓటేస్తే అందలమెక్కిస్తామని ఊదరగొట్టి అధికారంలోకి రాగానే ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచేయి చూపింది. వారికి అందాల్సిన 5 డీఏలకు గాను కేవలం ఒక్క డీఏ విదిలించింది. దాన్ని కూడా 17 వాయిదాల్లో అందిస్తామని సిగ్గులేకుండా ప్రకటించింది. ఎనకటికి ఇటువంటి ముఖ్యమంత్రే ఏమీ తెల్వని అమాయకుడ్ని తీర్థం పోదామని తీస్కపోయిండంట. తీస్కపోయినాయనేమో గుళ్లో పండుకుండంట. ఆశపడి ఎమ్మటిపోయినోళ్ని సలిలో పండబెట్టిండంట. ఉద్యోగుల పరిస్థితి కూడా ఇలానే తయారైందని అనగానే సమావేశంలో నవ్వులు విరిశాయి.

కారులు వేలాది గంటల పాటు చర్చించి శ్రమించి తెలంగాణ చారిత్రక సాంస్కృతిక, సామాజిక నేపథ్యంలోంచి ఒక రూపాన్ని తీర్చిదిద్దుకున్నాం. 2007లో తెలంగాణ తల్లి రూపాన్ని తీర్చిదిద్దుకుని వేలాది ఉద్యమకారులు ప్రజలు పాల్గొని ఏనుగులు, ఒంటెలతో ఒక తిరునాళ్లలో దేవత ఊరేగింపు మాదిరిగా తోడ్కొని తెలంగాణ భవన్‌లో స్థాపించుకున్నాం. నాటి సమైక్య పాలకుల మరిపింపులో మరిచిపోయిన తెలంగాణ ప్రతీకలను తెలంగాణ ఉద్యమ సమయంలో పునరుజ్జీవింప చేసుకోవడానికి నిలుపుకున్న మాతృరూపమే తెలంగాణ తల్లి. ఇదీ తెలంగాణతల్లి ఆవిర్భావ చరిత్ర' అని కేసీఆర్ వివరించారు. 'ఈ చారిత్రక నేపథ్యం తెలంగాణ సాంస్కృతిక వారసత్వం గురించి కనీస సోయిలేని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి పిచ్చి పిచ్చిగా వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామనే తలతిక్క ఆలోచనలతో తెలంగాణ అస్థిత్వానికి మచ్చ తెచ్చే ప్రమాదాన్ని తెస్తున్నారు. ఇది ఒక పద్ధతి, పాడులేని ముఖ్యమంత్రి అనుసరిస్తున్న తిరి మొరి వ్యవహారం. మూర్ఖపు వైఖరికి నిదర్శనం' అని దుయ్యబట్టారు. ఇదే విషయంపై తనను ప్రభుత్వం ఆహ్వానించడంపై కేసీఆర్ స్పందించారు. 'నన్ను ఆహ్వానించడం వెనక కోణం ఏదున్నా వారి ఉద్దేశం ఏదయినా మన ఇంటికి అతిథులు వస్తే మర్యాద చేస్తం గౌరవిస్తం. అదే పద్ధతిలో వచ్చిన మంత్రిని, వారి వెంట వచ్చిన వారికి భోజనం పెట్టి సాదరంగా గౌరవించి పంపినం. ఇది తెలంగాణ సంప్రదాయం' అని వివరించారు.

ఊ.. అంటే కేసులు పెడుతున్నరు

'రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చాం. ఇంకా మనం మాట్లాడకుంటే మంచిదికాదు. ప్రజలు కూడా ఊరుకోరు. లేనిపోని ఆశలు కల్పించి ప్రజలను నిలువునా మోసం చేసి ఇప్పుడు ప్రశ్నించినోళ్లనే రాష్ట్ర ప్రభుత్వం పగబడుతున్నది. తనను నమ్మి ఓట్లేసిన నిరుపేదలను, రైతులను, గిరిజనులను, దళితులను నిర్దాక్షిణ్యంగా వేధిస్తున్నది. ఇదేంది అని అడిగిన వారిని కేసులు పెట్టి వేధిస్తున్నది. ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ నేతలు, శ్రేణులపై ఊ.. అంటే కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నది. త్యాగాలు చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను తెర్లు చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి. ప్రభుత్వం మీద ఇప్పటికే ప్రజలకు విసుగు పుడుతోంది. అన్నవస్త్రాలకని పోతే ఉన్న వస్త్రాలు వూసిపోయినట్టయిందని ప్రజలు దుఃఖ పడుతున్నారు' అని కేసీఆర్ పేర్కొన్నారు. దళితులు, బీసీలు ఏ ఒక్కరినీ వదలకుండా ప్రతి వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తున్నదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమయిందని ప్రశ్నించారు. సాగునీటి రంగాన్ని అస్తవ్యస్తం చేసిన రాష్ట్ర ప్రభుత్వం తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కాళేశ్వరం అంశాన్ని ముందుకు తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వృథాగా సముద్రంలో కలుస్తున్న కాళేశ్వరం జలాలను ఎందుకు ఎత్తిపోస్త లేరని ప్రశ్నించారు.

కేసీఆర్ ఆనవాళ్లు చెరపాలనుకోవడం మూర్ఖత్వం

కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి యాదాద్రి పవర్ ప్లాంట్‌ను ప్రారంభించారని, అది కేసీఆర్ వేసిన ఆనవాలు అని తెల్వదా అని కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల కరెంటు కష్టాలను తీర్చడానికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దార్శనికతతో నిర్మాణం ప్రారంభించిన యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రారంభం కావడం పట్ల కేసీఆర్ ఆనందం వ్యక్తం చేశారు. అటు ఎన్టీపీసీ ఇటు యాదాద్రితో మొత్తంగా 2,400 మెగావాట్ల విద్యుత్తు అదనంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. కనీసం ఇప్పుడైనా రైతులకు ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తును అందించలేకపోవడం శోచనీయమన్నారు.

ప్రజా సమస్యలపై గొంతు విప్పండి

అసెంబ్లీని వేదికగా చేసుకుని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గొంతు విప్పాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ చేతకానితనం వల్ల పాలన అస్తవ్యవస్తంగా మారడంతో ప్రజలు విసుగు చెంది తిరగబడుతున్నారని, ఈ నేపథ్యంలో తెలంగాణను తెచ్చి పదేండ్లపాటు ప్రగతి పథాన నిలిపిన పార్టీగా, ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరిని నిలదీయాలని సూచించారు. సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి, మోసపూరిత వైఖరిని నిలదీయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలను అణచివేస్తున్నదని దుయ్యబట్టారు. లగచర్లలో ఫార్మాసిటీ పేర తమ భూములు గుంజుకుంటున్నారని రోడ్లమీదికి వచ్చిన గిరిజనుల మీద ప్రభుత్వం కేసులు పెట్టి వేధిస్తున్నదని, ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని పేర్కొన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల ఇండ్లను కూలగొడుతున్నదని, ఇది ఎంతమాత్రమూ క్షమించరానిదని తెలిపారు. హైడ్రా ముసుగులో పేదల ఆవాసాలను బుల్డోజర్లతో నిలువునా కూల్చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఉభయ సభల్లో ఎండగట్టాలని సూచించారు.

వ్యవసాయ రంగ నిర్వీర్యంపై నిలదీయండి

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడంపై అసెంబ్లీలో నిలదీయాలని కేసీఆర్ కోరారు. రాష్ట్రంలో అస్తవ్యస్తంగా మారిన వ్యవసాయ రంగం, రైతు సంక్షేమం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. నాటి ఉద్యమ సమయంలో 'పల్లె పల్లెనా పల్లేర్లు మొలిసే..' అని శోకం పెట్టిన నాటి ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణ వ్యవసాయ రంగ దురవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల అనతి కాలంలో దూరం చేసిందని కేసీఆర్ తెలిపారు. రైతును రాజును చేసే దిశగా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను లక్షల కోట్ల రూపాయలతో తీర్చిదిద్దిన ఘనత దేశంలో కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని వివరించారు. రైతుబంధును ఇంకా పెంచుతాం అని రైతులకు ఆశలు పెట్టి ఉన్నదాన్ని ఎగ్గొడుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని సూచించారు. వ్యవసాయాన్ని స్థిరీకరించడానికి పటిష్టమైన విధానాలు అమలు చేశామని, తద్వారా తెలంగాణ వ్యవసాయం రంగం రైతు సంక్షేమ రంగంలో దేశానికే తలమానికంగా నిలిచిందని పేర్కొన్నారు. కడుపుల సల్ల కదలకుండా పిల్లా పాపలతో సుఖంగా బతుకుతున్న రైతులకు లేని పోని ఆశలు కల్పించి వారిని ఇవాళ ప్రభుత్వం గోసపెడుతున్నదని విమర్శించారు.

గురుకులాలు అధ్వానం

రాష్ట్రంలోని గురుకుల విద్య రోజురోజుకూ దిగజారుతున్నదని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'గురుకుల విద్యాలయాలను మనం దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దినం. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థులను ప్రపంచస్థాయిలో పోటీపడి అత్యున్నత చదువులు చదివించాం. అత్యున్నత స్థాయి ఉద్యోగాల్లో వారికి అవకాశాలు వచ్చాయి' అని పేర్కొన్నారు. మనం తీర్చిదిద్ది చేతుల్లో పెడితే కూడా సక్కగా నడపడం ఈ ప్రభుతానికి చేతకావట్లేదని మండిపడ్డారు. తినేతిండిని కూడా సరిగ్గా వండి పెట్టలేక పిల్లలకు విషాహారం పెడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు చనిపోతున్న దారుణ దృశ్యాలు మనసును కలిచివేస్తున్నాయని, ఇందుకు సభ్య సమాజం సిగ్గుపడుతున్నదని పేర్కొన్నారు. నాటి మన ప్రభుత్వ హయాంలో గురులకులాల బాధ్యుడిగా అత్యున్నత సేవలందించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు అభినందనలు తెలుపుతున్నట్టు చెప్పారు.

అన్ని అంశాలపై లోతుగా చర్చించాలి

శాసనమండలి, శాసనసభ వేదికగా ప్రతి అంశంపై లోతుగా చర్చ జరగాలని, అందుకు మనం ప్రజల పక్షాన నిలబడాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ ఉద్బోధించారు. దాదాపు మూడుగంటల పాటు కొనసాగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించింది. ప్రభుత్వ నిరంకుశ విధానాలపై మొక్కవోని ధైర్యంతో పోరాడుతున్న పార్టీ నాయకత్వాన్ని కార్యకర్తలను కేసీఆర్ అభినందించారు. తెలంగాణ భవన్ నిత్యం పార్టీ శ్రేణులతో, సమస్యలతో వచ్చే ప్రజలతో జనతా గ్యారేజ్‌లా మారిందనే వార్తలను కేసీఆర్ ప్రస్తావించి నాయకులను అభినందించారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌ముదిరాజ్, బీఆర్ఎస్ పక్షనేత మధుసూధనాచారి, ముఖ్యనేతలు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాసయాదవ్, పద్మారావుగౌడ్, సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు కవిత, వాణీదేవి, సత్యవతి రాథోడ్, దేశపతి శ్రీనివాస్, వెంకట్రామిరెడ్డి, ఎల్ రమణ, తాతా మధు, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, శేరి శుభాష్‌రెడ్డి, ఎంసీ కోటిరెడ్డి, నవీన్‌రావు, శంభీపూర్ రాజు, నవీన్‌కుమార్‌రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గోరటి వెంకన్న, వంటేరి యాదవరెడ్డి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, ముఠా గోపాల్, వివేకానంద్, సుధీర్‌రెడ్డి, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, కోవాలక్ష్మి, అనిల్‌జాదవ్, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, మాగంటి గోపీనాథ్, విజయుడు పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్‌ను కలిసిన గంగుల కమలాకర్, మల్లారెడ్డి, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, విజయుడు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ముఠా గోపాల్, కౌశిక్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్ తదితరులు



ఎర్రవల్లిలో కేసీఆర్‌ను కలిసిన కవిత, సురభి వాణీదేవి, సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, కోవ లక్ష్మి, సత్యవతి రాథోడ్

కేసీఆర్ దీక్షాఫలం.. కాంగ్రెస్ దగాపర్వం

II తరువాయి...

వెలువడేదాకా 11 రోజులపాటు యావత్ ప్రపంచం తెలంగాణ వైపు ఉత్కంఠగా ఎదురు చూసింది. ఒకవైపు క్షీణిస్తున్న కేసీఆర్ ఆరోగ్యం.. మరోవైపు, 'నా చావుతోనైనా తెలంగాణ రావాలి' అనే తెగింపుతో తెలంగాణ కోసం ఆత్మత్యాగాలకు సిద్ధపడ యువతరం. ఇంకోవైపు, పదవులను అంటిపెట్టుకొని పెదవులు మూసుకున్న కాంగ్రెస్ నాయకగణం! ఊరూరా ఉప్పెనలా... ఉమ్మడిగా సాగిన తెలంగాణ ఉద్యమం.. ఇవన్నీ ఇంకా కండ్లముందు కదలాడుతూనే ఉన్నాయి. స్వరాష్ట్రం కోసమే పుట్టిన పార్టీతో 2004లో పొత్తుపెట్టుకొని యూపీయే కామన్ మినిమమ్ ప్రోగ్రాం (కనీస ఉమ్మడి ప్రణాళిక)లో వాగ్దానం చేసి, రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ ఇస్తామని ప్రమాణం చేసి, ఆ టర్మ్ మొత్తం ఇవ్వకుండా దాటవేసిన కాంగ్రెస్.. ఆ తరువాత 2009 ఎన్నికల్లో తెలంగాణపై ఒట్టేసి... డిసెంబర్ 9న రాష్ట్ర ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించి.. అదే నెల 23న యూ టర్న్ తీసుకోవడం చారిత్రక వాస్తవం. యూటర్న్ నాటి నుంచి 2014 దాకా రాష్ట్రంలో జరిగిన ఆత్మబలిదానాలకు బాధ్యులెవరు? తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయడం వల్లే ఆత్మబలిదానాలు జరిగింది నిజం కాదా? ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించినప్పటి నుంచి డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ప్రకటన వెలువడేదాక జరిగిన పరిణామాల సమహార ప్రత్యేక కథనం. ఈ 11 రోజుల ఏ రోజు ఏం జరిగిందో క్లుప్తంగా...

కలీంనగర్ జిల్లా అల్గునూరు వద్ద కేసీఆర్ కాన్వాయ్‌ని నిలిపివేసిన పోలీసులు (ఫైల్)

నవంబర్ 29: మొదక్ జిల్లా సిద్దిపేట మండలం రంగధాంపల్లి చౌరస్తాలోని ఆమరణ నిరాహార దీక్షా వేదికను చేరుకునేందుకు కేసీఆర్ కరీంనగర్ నుంచి బయలుదేరారు. మానేరు డ్యామ్ దాటిన తరువాత అల్గనూరులో పోలీసులు కేసీఆర్ వాహనాన్ని నిలిపివేశారు. బలవంతంగా వేరే వాహనంలోకి మార్చి వరంగల్ మీదుగా ఖమ్మం తరలించారు. తెలంగాణ వ్యాప్తంగా టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టులను పార్టీలు, ప్రజాసంఘాలు ఖండించాయి. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఊపందుకున్నాయి. కేసీఆర్ అరెస్టును నిరసిస్తూ టీఆర్ఎస్వీ నాయకుడు శ్రీకాంతాచారి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. నారాయణఖేడ్ మండలం పలుగుతండాలో ఏడుగురు చిన్నారులు ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి దిగారు. కేసీఆర్‌ను ఖమ్మం సబ్ జైలుకు తరలించారు. ఆహారం తీసుకోకుండా, మందులు వేసుకోకుండా జైలులోనే దీక్ష చేస్తానని ఆయన ప్రకటించారు.

నవంబర్ 30: టీఆర్ఎస్, న్యూడెమోక్రసీ పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహించాయి. విద్యార్థి, ఉద్యోగ, ప్రజాసంఘాలు ఈ బంద్‌కు మద్దతిచ్చాయి. న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. 1969 ఉద్యమం తర్వాత తొలిసారిగా తెలంగాణ సంపూర్ణంగా బంద్ పాటించింది. విశ్వవిద్యాలయాల్లో ఆందోళనలు తీవ్రమయ్యాయి. కేసీఆర్ అరెస్టుకు కలతచెంది టీఆర్ఎస్వీ నేత భూక్యా ప్రవీణ్, దుద్దెడకు చెందిన శ్రీకాంత్, దండిక పృథ్వీరాజ్ ఆత్మహత్య చేసుకున్నారు. బొల్లి లక్ష్మీనారాయణ గుండెపోటుతో మరణించారు.

డిసెంబర్ 1: ఖమ్మం ప్రభుత్వ దవాఖాన వద్ద ఉన్న కేటీఆర్, హరీశ్‌రావును పోలీసులు బలవంతంగా ఈడ్చుకుపోయారు. బలవంతంగా సెలైన్ ఎక్కించేందుకు వైద్యులు ప్రయత్నిస్తే కేసీఆర్ వాళ్లను బయటకుతోసి, తలుపులు వేసుకున్నారు. కానిస్టేబుల్ కిష్టయ్య కామారెడ్డిలో తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

డిసెంబర్ 2: విద్యార్థులు, ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేశారు. పరామర్శించేందుకు వచ్చిన మంత్రి రాంరెడ్డి వెంకట్‌రెడ్డితో మాట్లాడేందుకు కేసీఆర్ నిరాకరించారు.

డిసెంబర్ 3: తెల్లవారుజామున ఖమ్మం నుంచి కేసీఆర్‌ను నిమ్స్‌కు తరలించారు. 'నిమ్స్ నుంచే తెలంగాణ జైత్రయాత్ర. లేకుంటే... నా శవయాత్రే' అని కేసీఆర్ పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యేల దిష్టిబొమ్మలను ప్రజలు తగులబెట్టారు. తెలంగాణ మంత్రులను తిరగనియ్యబోమని ప్రజాసంఘాలు ప్రకటించాయి. విద్యార్థి ఉద్యమాన్ని నిలువరించేందుకు ఉన్నత విద్యాసంస్థలకు 15 రోజులు సెలవు ప్రకటించారు. శ్రీకాంతాచారి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వరంగల్ జిల్లాలో మల్లేనేని రాజ్‌కుమార్ మృతి చెందాడు.

డిసెంబర్ 4: రక్తంలో పొటాషియం, సోడియం తగ్గడంతో కేసీఆర్‌ను అత్యవసర వైద్య విభాగానికి తరలించారు. కోమాలోకి పోయే ప్రమాదం ఉన్నదని వైద్యులు హెచ్చరించారు. ప్రజలు మెచ్చే ప్రకటన చేసే వరకు తన దీక్ష, తెలంగాణ ప్రజల ఆందోళనలు కొనసాగుతాయని కేసీఆర్ ప్రకటించారు. డిసెంబర్ 9లోగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించకుంటే 10వ తేదీన అసెంబ్లీని ముట్టడిస్తామని విద్యార్థి జేఏసీ ప్రకటించింది. తెలంగాణ ప్రాంతంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రుల ఇండ్లను ప్రజలు ముట్టడించారు. దిష్టిబొమ్మలను తగులబెట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 57 సంఘాలు హైదరాబాద్‌లో సమావేశం అయ్యాయి.

డిసెంబర్ 5: తన చేతిలో ఏమీ లేదని నాటి ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రకటించారు. మీరే గట్టెక్కించాలంటూ వీరప్పమొయిలీని పీసీసీ అధ్యక్షుడు కోరారు. సీఎం, పీసీసీ అధ్యక్షుడే పరిష్కరించుకోవాలని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. తెలంగాణ ఆకాంక్ష నెరవేర్చాలనే ప్రజల ఒత్తిడితో కాంగ్రెస్ నేతలు సోనియాకు లేఖ రాశారు. తెలంగాణ 48 గంటల బంద్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రెండు రోజుల పాటు పెన్‌డౌన్ చేయాలని ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బలగాలను పంపాలని కోరింది. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలు చేశారు.

డిసెంబర్ 6: 48 గంటల బంద్‌లో భాగంగా తొలి 24 గంటలు విజయవంతమైంది. కేసీఆర్ అవయవాలు క్షీణిస్తున్నాయని, ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉన్నదని నిమ్స్ డైరెక్టర్ ప్రకటించారు. దీక్ష విరమిస్తే ప్రాణాలు దక్కుతాయని వైద్యులు సూచించినా కేసీఆర్ తగ్గలేదు. మంత్రులు, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పరామర్శించారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పెడితేనే విరమిస్తానని కేసీఆర్ సీఎంకు తేల్చి చెప్పారు. రాష్ట్ర రాజధాని ఫ్రీజోన్ కాదని అసెంబ్లీలో తీర్మానం పెడతామని, కేసీఆర్‌పై కేసులు ఎత్తివేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి.

నిమ్స్ దవాఖాన ఎదుట జై తెలంగాణ నినాదాలు చేస్తూ విక్టరీ సంకేతం చూపుతున్న కేసీఆర్ (ఫైల్)

డిసెంబర్ 7: 48 గంటల తెలంగాణ బంద్ విజయవంతమైంది. మరో ఐదుగురు తెలంగాణ కోసం బలవన్మరణానికి పాల్పడ్డారు. మరోవైపు, జర్నలిస్టులపై పోలీసులు దాడి చేసి, కెమెరాలను ధ్వంసం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులకు అండగా ఉన్న వడ్డెరబస్తీపై పోలీసులు దాడి చేశారు. న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు.

డిసెంబర్ 8: కేసీఆర్ ఆరోగ్యం ప్రమాదకరంగా ఉన్నదని, ప్రొటీన్లు, అల్బుమిన్లు లోపించాయని, ఇక తమ చేతుల్లో ఏమీలేదని వైద్యులు తెలిపారు. తెలంగాణ ఉద్యమం కోసం మరో ముగ్గురు ఆత్మబలిదానం చేసుకున్నారు. కేంద్